



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 27 మే 2025 పేజీలు 9

# పరిసరాలను... పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి








హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నగర ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేయర్ గద్వాల విజయ లక్ష్మీ డివిజన్ ప్రజలను కోరారు. సోమవారం బంజారా హిల్స్ లోని ఎన్.బి.టి నగరంలో ప్రీ మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్ ను మేయర్ గద్వాల్ విజయ లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఇంటిలో ఉన్న చెత్తను తప్పని సరిగా స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని, తెలిసిన వేయడక పోవడం, చెత్తను బయట వేయడం వలన దోమలు ప్రబలి వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. డివిజన్ ప్రజలు స్వచ్ఛ డివిజన్ గా తీర్చి దిద్దేందుకు నివాసితులు సహకరించాలన్నారు. వార్డు ప్రజలు తమ చెత్తను తప్పనిసరిగా స్వచ్ఛ ఆటో లకే ఇవ్వాలని కోరారు. కొన్ని ఏరియాలో బిన్స్ పెట్టిన వేయడం లేదని చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయవద్దని కోరారు. అదే విధంగా భవన నిర్మాణ వ్యర్థాలు కూడా రోడ్డుపై వేయ వద్దని, జీహెచ్ఎంసీ సి అండ్ డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ వారికి ఫోన్ చేస్తే వారే తీసుకొని పోతారని, బయట వేయడం మూలంగా అనారోగ్య బారిన పడే మిగతా 2లో

# అసలైన ఐఎన్‌టియుసి మాదే

- భౌతిక దాడులు చేస్తూ యూనియన్‌పై పెత్తనం చేస్తామంటే సహించేదిలేదు
- పదిహేనేళ్లుగా కార్మికుల పక్షాన పోరాటం చేస్తున్నాం
- ఐఎన్‌టియుసి (ఆర్) విషయంలో సంజీవ్ రెడ్డి ఏనాడూ జోక్యం చేసుకోలేదు
- ప్రజాస్వామ్య బద్ధంగా యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తున్నాం
- ఐఎన్‌టియుసి (ఆర్) జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అసలైన ఐ.ఎన్.టి.యు.సి మాదే అని, కార్మికవర్గ ప్రయోజనాలను విస్మరిస్తూ భౌతిక దాడులు చేస్తూ యూనియన్ పై పెత్తనం చేసేందుకు ఎవరు ప్రయత్నం చేసినా సహించేదిలేదని ఐ ఎన్ టి యు సి (ఆర్ ) జాతీయ అధ్యక్షుడు అంబటి కృాఎష్ణమూర్తి ప్రకటించారు. ఈ యూనియన్ లో పనిచేస్తున్న నాయకులపైన ఇప్పటివరకు అవినీతి ఆరోపణలు లేవని, కార్మికుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ యూనియన్ ని బలమైన శక్తిగా తయారు చేస్తామని ఆయన చెప్పారు ఐ.ఎన్.టి.యు.సి (ఆర్) నేతలపై భౌతికదాడులకు పాల్పడడమే కాకుండా ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామిను విమర్శించిన కనీస వేతనాల కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ముఠాకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్ దేశోద్ధారకభవన్ లో సోమవారం జరిగిన ఐ.ఎన్.టి.యు.సి (ఆర్) తెలంగాణ రాష్ట్ర మహాసభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐ.ఎన్.టి.యు.సి (ఆర్) రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఐ.ఎన్.టి.యు.సి (ఆర్) రాష్ట ప్రధాన కార్యదర్శి గూడ అయిలయ్య, జాతీయ కార్యదర్శి బి.అమర్ బాబు, జాతీయ ఉపాధ్యక్షులు సత్యదేవ్, మనోజ్ భట్, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల లక్ష్మణ్, ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానంద్, రాష్ట నాయకులు నడిమిటి నాగరాజు, చాంద్ పాషా, క్రిష్ణగౌడ్, ఆనంద్, జ్యోతి, జేమ్స్ తదితరులు ప్రసంగి ంచారు. సభలో అంబటి కృాఎష్ణ మూర్తి ప్రసంగిస్తూ.. మాజీ ముఖ్యమంత్రి టి.అంజయ్య, కాంగ్రెస్ అగ్రనేత జి.వెంకట్ స్వామి, మాజీ మంత్రి పి.జనార్ధన్ రెడ్డి లాంటి మహా నేతల ఆధ్వర్యంలో తాము పనిచేశామని, మిగతా 2లో

## మల్లాపూర్ డివిజన్‌లో రూ 63 లక్షలతో

# అభివృద్ధి పనులు ప్రారంభం



## సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్: మల్లాపూర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమ వారం ఆయన మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్, బీసీ ఏరియా లో 51 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, మరో 12 లక్షల రూపాయలతో నాచారం, బాబానగర్ కాలనీలోని రజక శ్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్, స్నానపు గదుల అభివృాఎద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాబానగర్, దుర్గానగర్, హనుమాన్ నగర్ కాలనీలో. హిందూ ముస్లిం స్మశాన వాటిక సమస్యలు, అదే విధంగా అంబేద్కర్ భవన్ నిర్మాణం, కాలనీలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టా లని స్థానికులు పొన్నాల మహేం దర్, జేర్రిపోతుల భాస్కర్, భూపతి అశోక్, కందుల రాజు, దేవకుమార్, మూర్తి, ఎండి నయీామ్, జబ్బర్, రాజుగౌడ్, గోపాల్ తదిత రులు ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని సమర్పించారు. మిగతా 2లో

# అసలైన ఐఎన్‌టియుసి మాదే

**మొదటి పేజీ తరువాయి :** గత 15 ఏళ్లుగా రాష్ట్రంలో కార్మిక హక్కుల గురించి పోరాటం చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన ఘనత తమదేనని అన్నారు. ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు జి.సంజీవ్ రెడ్డి ఎప్పుడూ తమ విషయంలో జోక్యం చేసుకోలేదని, కానీ జనక్ ప్రసాద్ ముఠా ఇతర సంఘాలతో కలిసి సింగరేణిలో ఐ.ఎన్.టి.యు.సి ని బద్నామ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనక్ ప్రసాద్ ముఠా అనేక రంగులు మార్చి వై.ఎస్.జగన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షునిగా (ఆంధ్ర)కు వెళ్లగొడితే, దొడ్డిదారిన ఐ.ఎన్.టి.యు.సిలో చేరి మనువాద రాజకీయాలు చేస్తున్నారని, కార్మికులను అడ్డంపెట్టుకుని, కోళ్ల వ్యాపారం చేసుకుంటూ కోట్లకు పడగలెత్తారని అంబటి కృాఎష్ణమూర్తి ఆరోపించారు. పౌల్ట్రీ ఫారంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వని జనక్ ప్రసాద్ కనీస వేతనాలు బోర్డ్ చైర్మన్ ఉండే అర్హత లేదని, ఆయనను వెంటనే చైర్మన్ పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి పి. జనార్దన్ రెడ్డి ఐ.ఎన్.టి.యు.సి బ్యానర్ స్వంత్రంగా కార్మిక సంఘాలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటి వరకు తాము సంయమనం పాటించామని, ఇక నుంచి జనక్ ప్రసాద్ గుండాలు తమపై దాడులు చేస్తే ప్రతిదాడులు తప్పవని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో విస్తృాఎతంగా పర్యటించి, అసంఘటిత రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. తెలంగాణతో సహా 16 రాష్ట్రాలలో బలమైన కమిటీలు, అనేక రిజిస్టర్ట్ కార్మిక యూనియనులు పనిచేస్తున్నాయని, వారందరితో హైదరాబాద్ లో భారీ సభను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైనికులుగా ఆయన మార్గదర్శకత్వంలో ప్రధాని మోదీ తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబ్ కోడ్ లకు వ్యతిరేకంగా ఉధృాఎతమైన పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో కార్మికవర్గ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ చేపట్టే కార్యక్రమాలకు అండగా నిలబడతామని చెప్పారు. జనక్ ప్రసాద్ ముఠా చేసే దాడులకు భయపడేదిలేదని, ఇక నుంచి వారు తమ నేతల జోలికి వస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. గూడ అయిలయ్య మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాల కోసం యూనియన్ నిరంతరం పోరాడుతుందన్నారు.

# పరిసరాలను...పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :** అవకాశం ఉంటుందని మేయర్ తెలిపారు.హార్వెస్ట్ పిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత పదేళ్ల నుండి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించామన్నారు. అభివృాఎద్ధి విషయంలో రాజకీయాలు వద్దని చెప్పారు. ఎన్నికల సందర్భంలో మాత్రమే రాజకీయాలు చేయాలని అన్నారు. పరిశుభ్రతకు అందరు ఒక్కటై నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. బంజారాహిల్స్ వార్డు లో ఎన్.బి.టి నగర్, బోలానగర్, ఉదయ్ నగర్, ఖాజా నగర్, శ్రీరామ్ నగర్ లలో ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు ఇవ్వడం జరిగిందని, నిర్మాణ సందర్భంగా ఏర్పడిన వ్యర్థాలు రోడ్డు పైన గాని, నాలాలలో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డివిజన్ లో అంగన్వాడీ, కమ్యూనిటీ హాల్, హెల్త్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. నల్ల వాటర్ కూడా రోడ్డు పై రాకుండా చేయాలని కొందరు నివాసితులు నల్ల పైపు రోడ్డు పై వదలడం మూలంగా రోడ్డు పై నీటి ప్రవాహం రావడంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నదని అందుకు పెద్దపెద్ద హార్వెస్ట్ పిట్లు ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. దోమలు బెడదను నివారించేందుకు ముందస్తు గానే అన్ని కాలానిలో పాగింగ్ చేస్తారని మేయర్ అన్నారు. అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ మాట్లాడుతూ... ఫ్రీ శానిటేషన్ డ్రైవ్ లో బంజారాహిల్స్ మూడు నుండి 5 రోజుల్లో క్లీన్ చేయడం జరుగుతుందని, డివిజన్ లోని పలు కాలనీలో పనిచేసే శానిటేషన్ కార్మికులు వారిని ఏ మాత్రం వారికి ఇబ్బంది లేకుండా రెండో సారి అటెండెన్స్ తీసుకొనే సమయంలో కార్మికులు అందరూ ఒకే చోట పని చేసి మొత్తం శుభ్రం చేస్తారని అడిషనల్ కమీషనర్ తెలిపారు. ఇక్కడ మూడు రోజుల్లో పూర్తి చేసే మరొక డివిజన్ లో క్లీన్ వార్డు గా చేయడం జరుగుతుందన్నారు. ఆ విదంగా గ్రేటర్ లో ఉన్న150 వార్డులను క్లీన్ చేయడం జరుగుతుందని అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్ పేర్కొన్నారు.జలమండలి జి.ఎం హరిశంకర్ మాట్లాడుతూ... వర్షాకాలంలో పబ్లిక్ సేఫ్టీ వర్కర్ సేఫ్టీ ప్రాధాన్యనివ్వడం జరిగిందన్నారు. వాటర్ లాగింగ్ ఏరియాలో రెడ్ కలర్లో ఉన్న మ్యాన్ హోల్స్ ప్రజలు ఓపెన్ చేయవద్దన్నారు. జిహెచ్ఎంసి చేసే ప్రతి కార్యక్రమానికి జలమండలి పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ... ఈ సారి వర్షాలు ముందుగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు, ఫాగింగ్, లాంటి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు సహకరిస్తే క్లీన్ వార్డు గా చేస్తామన్నారు. స్వచ్ఛ ఆటో లోనే చెత్త వేయాలన్నారు. నీటినిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సేవలకు చిరునామా.. హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్, హాస్పిటల్

## ఆరోపణలను ఖండించిన హెచ్.కె పీఎంసీ ప్రతినిధులు, మీడియా సమావేశంలో వివరాల వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్: చర్మ సంబంధిత సమస్యల పరిష్కారానికి హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్,హాస్పిటల్ – హెచ్.కె పీఎంసీ సరైన ఎంపికగా నిలుస్తోంది. అత్యుత్తమ సేవలను అందిస్తూ నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. అనుభవజ్ఞులైన నిపుణులు.. అత్యాధునిక సదుపాయాలు హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్, హాస్పిటల్ సొంతం..! తెలంగాణలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోనూ ప్రస్తుతం ఇది విస్తరించింది. ఈ వివరాలను హెచ్.కె ఫార్మా, కాస్మోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు కార్తీక్ వూత, హర్షిత అజ్మీరా నాయక్ (హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్, హాస్పిటల్) వెల్లడించారు. అలాగే ఇటీవల కాలంలో ఈ సంస్థపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను వారు ఖండించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించారు. హై కోర్టు అడ్వకేట్ ఎన్. నాగూర్ బాబు ఇందులో పాల్గొన్నారు. కాగా, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ టెక్నాలజీతో పాటు నిష్ణాతులైన డెర్మటాలజిస్టులు, అసిస్టెంట్ డాక్టర్లు, నైపుణ్యం కలిగిన నర్సులు, సాంకేతిక నిపుణులు హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ లో అందుబాటులో ఉన్నారు. ప్రతినిత్యం ఎంతో మందికి వారంతా అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. పేషెంట్ల భద్రతతో పాటు క్వాలిటీకి హెచ్.కె పీఎంసీకి అధిక ప్రాధాన్యమిస్తోంది. అలాగే కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత, నిబద్ధతను చూపిస్తోంది. ఇంత నిజాయితీగా వ్యవహరిస్తున్న హెచ్.కె పీఎంసీపై ఇటీవలి కాలంలో కొంత మంది అక్కసు వెళ్లగక్కుతున్నారు. సంస్థ ఎదుగుదలను జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అయితే ఇలాంటి వాటిని ఏ మాత్రం ఉపేక్షించని హెచ్.కె పీఎంసీ...అసలు నిజాలు ఏంటో మీడియా సమావేశంలో కుండబద్దలు కొట్టింది. తమ విశ్వసనీయతకు భంగం కలిగిస్తున్న వారి తీరును సంస్థ డైరెక్టర్లు కార్తీక్ వూత, హర్షిత అజ్మీరా నాయక్ ఎండగట్టారు. అంతేకాదు హెచ్.కె పీఎంసీలో పని చేసే డెర్మటాలజిస్టులు, అసిస్టెంట్ డాక్టర్లు, నైపుణ్యం కలిగిన నర్సులు, సాంకేతిక నిపుణులు పరిచయం చేసి..వారి సర్టిఫికేషన్ల తో పాటు పర్మినెంట్ మేకప్ టెక్నాలజీ, ట్రీట్ మెంట్ లో వచ్చిన తాజా మార్పుల గురించి వివరించారు.అలాగే, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ప్రజలెవరూ నమ్మవద్దని వారు కోరారు. అవన్నీ వుకార్లేనని స్పష్టం చేశారు. ట్రీట్ మెంట్ తీసుకోవాలనుకేవాళ్లు తమ క్లినిక్ ను సందర్శించి .. పూర్తి వివరాలను ముందుగానే తెలుసుకోవచ్చని చెప్పారు. ఆ తర్వాతే చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. ఇది హెచ్.కె పీఎంసీ అనుసరిస్తున్న పారదర్శక విధానాన్ని, పేషెంట్లకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది.

# మల్లాపూర్ డివిజన్‌లో రూ 63 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి :**

దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... త్వరలో జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చా రు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ రూప, ఏఈ శ్రవంతి, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, ఓల్డ్ మల్లాపూర్ వాసులు, నాచారం రజక సంఘం సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ఆ ప్లే గ్రౌండ్‌ను కాపాడండి

## జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నేతల వినతి



చార్మినార్, మేజర్ న్యూస్:బహదూర్పురా నియోజకవర్గం లోని బహదూర్పురా హౌసింగ్ బోర్డు కాలనీ లో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా మరీనా జీహెచ్ఎంసీ గ్రౌండ్ ని ఉపయోగంలోకి తేవాలని జీహెచ్ఎంసీ అధికారులను హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మీర్ మొహమ్మద్ అలీ షాన్ తోపాటు బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ వులిపాటి రాజేశ్ కుమార్ ఇతర కాంగ్రెస్ నేతలు కోరారు. ఈ మేరకు సోమవారంనాడు జీహెచ్ఎంసీలో జరిగిన ప్రజావాణి లో అధికారులకు వారు ఓ వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సవత్సరాలుగా ఈ ఆట స్థలాన్ని పూర్తిగా విస్మరించడంవల్ల ఈ ఆట స్థలం ఆక్రమణకు గురువుతోందని వారు తెలియజేశారు. ఈ ఆట స్థలాన్ని కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారని వారు అధికారులకు తెలియజేశారు. .

# దుండిగల్‌లో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాహా చేశారు : ఆకుల సతీష్



దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్లో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాహా చేశారని సోమవారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ గ్రామం సర్వేనెంబర్322,323,324,325,326,327,359,360,361,363,423,424,425,426 నందు ప్రభుత్వానికి చెందిన సర్ప్లస్ సీలింగ్ ల్యాండ్ నుంచి దాదావు 19 ఎకరాలు ప్రవేటు వ్యక్తులకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు ప్రజా ప్రతినిధులు సహకారంతో గత ఎమ్మార్వో, స్థానిక నాయకుల సహకారంతో నలుగురు ఎన్నారైలకు ప్రభుత్వ భూమి(సీలింగ్ )కేటాయించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఈ మొత్తం తతంగం నడిపించినందుకు ప్రణీత్ కన్స్ట్రక్షన్ ప్రవేట్ భూమి ఎన్ ఆర్ ఐ జిపిఏ చేయడం జరిగింది కానీ, పని మొత్తం పూర్తయిన ప్రణీత్ కన్స్ట్రక్షన్ కి రిజిస్ట్రేషన్ చేయనందుకు నలుగురు ఎన్నారైలపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసారన్నారు. రెండు చెరువులు (పల్లవోని కుంట, జమున కుంట) ఆక్రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. సీలింగ్ భూమి 200 కోట్ల విలువైన సర్ప్లస్ సీలింగ్ ల్యాండ్ ప్రవేట్ వ్యక్తులకి అక్రమ మార్గంలో నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపులు చేయడంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలన్నారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలన్నారు. ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూరే విధంగా ఉత్తర్వులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఈ తతగా మొత్తం జరపడంలో కీలక పాత్ర వహించిన టిఆర్ఎస్ నాయకుల పాత్రపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ సర్ప్లస్ సీలింగ్ ల్యాండ్ స్వాధీనం చేసుకొని ప్రజల అవసరాలకు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అమలేశ్వరి, శ్రీనివాస్, వినో ద్, ఎల్ల స్వామి, మాధవరావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల మొండి సమస్యను ముందుండి పరిష్కరించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 30 ఏళ్ళుగా లోతట్టు లో ఉన్న ఆదర్శ బస్తీ ప్రజలను వేధిస్తున్న ముంపు నీటి సమస్యను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ పరిష్కరించారు. ఈ మేరకు సోమవారం హిమాయత్ నగర్ డివిజన్ లో ని ఆదర్శ బస్తీలో రూ.33 లక్షల ఖర్చుతో కూడిన పనులను బస్తీ వాసులు, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. పనుల్లో భాగంగా రీ మోడలింగ్ ఆఫ్ డ్రైన్ వాటర్ పైప్ లైన్ మరియు ప్రెషర్ పంపు పనులకు పూజారి మంత్రోచ్చారణల మధ్య కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ డివిజన్ కు కార్పొరేటర్లు మారుతున్న ఆదర్శ బస్తీ ప్రజల సమస్య మాత్రం మొండిగానే నిలిచిపోయింది అన్నారు. ప్రతి వర్షాకాలం బస్తీ వాసుల కష్టాలు, కన్నీళ్లు చూసేందుకు చెప్పేందుకు మాటలు ఉండవని అన్నారు. బస్తీకి ఒకపక్క నాలా .. మరో పక్క ముంపు నీరు ఈ రెండింటి సమస్యల మధ్య బస్తీ ప్రజలు నలిగిపోతుండడం కార్పొరేటర్ గా నన్ను కలిసి వేస్తుందని ఆవేదన చెందారు. వర్షాకాలం రాగానే వర్షపు నీటిలో ఇండ్లు, వస్తు సామాగ్రి తో సహా నిండిపోయి వీరి పడే ఇబ్బందులు వర్ణతీతమన్నారు. ఈ సమస్యను గుర్తించిన తాము గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల పరిశీలనకు తీసుకెళ్లి సమస్య తీవ్రతను వివరించామన్నారు. ఈ వివరాలతో స్పందించిన ప్రజాప్రతినిధులు బస్తీ ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రత్యేక నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే వచ్చే వర్షాకాలంలో బస్తీలో నీళ్లు నిలువకుండా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని ఆమె చెప్పారు. ప్రజల సౌకర్యార్థం జిహెచ్ఎంసి అధికారులు నెల రోజుల్లో పనులను పూర్తి చేసి వారి ఇబ్బందులను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏఈ పవన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నయీమ్, స్థానిక నాయకులు ఓం ప్రకాష్,శ్రీహరి, అజార్, అయూబ్, ఫసి, ఫారుక్, బిందియా, అఖిల్, సాయి కిరణ్, మహేష్, ప్రియ రాజ్, పూర్ణచందర్, ప్రభాకర్ గౌడ్, రాజేందప్రసాద్, సంజీవరెడ్డి, రమేష్, జైస్వాల్, సాయి, మోసిన్, అభిషేక్, సందీప్, హితేష్, తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి జిల్లాకు బెల్లి లలిత పేరు పెట్టాలి

**● ట్యాంక్ బండ్ మీద బెల్లి లలిత విగ్రహం ఏర్పాటు చేయాలి ● బెల్లి లలిత జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలి ● బెల్లి లలిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి ● బెల్లి లలిత వర్ధంతి కార్యక్రమంలో బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ మలి దశ ఉద్యమకారులు బెల్లి లలిత జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలని, యాదాద్రి భువనగిరి జిల్లాకు బెల్లి లలిత పేరు పెట్టాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెల్లి లలిత వర్ధంతిని పురస్కరించుకొని బిసి జన చైతన్య వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కడారి కాశీం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై బెల్లి లలిత చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాన గాన కోకిల బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద పెట్టాలన్నారు. బెల్లి లలిత జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి పురుడు పోసిన బెల్లి లలిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. బెల్లి లలితను హత్య చేసిన నిందితుల వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలన్నారు. బిసి జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో బెల్లి లలిత వర్ధంతి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరిగాయని ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ కుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల




పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు బొమ్మక్ కల్యాణ్‌కుమార్, సిసా వెంకటేశ్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త చక్రపాణిగౌడ్, చెంచల నర్సింగ్, బోడుప్పల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప, మరాటి మత్స్యగిరి, చిందం రాజు, ప్రసాద్‌రెడ్డి, క్రాంతికుమార్, సత్యనారాయణ, కన్నెబోయిన సురేష్ యాదవ్, ఆసర్ల మధు, కట్ల వీరేందర్‌రెడ్డి, విశ్రబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణాచారి, ప్రసాద్ యాదవ్, బిసి సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు కృషి



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం కత్బులపూర్ గాజులరామారం సార్కిల్ 25 పరిధిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెఎంసి మొత్తం 9 వినతిపత్రంలు తీసుకోవటం జరిగింది. టౌన్ ప్లానింగ్ విభాగం 4, రెవెన్యు విభాగం 2, ఇంజనీరింగ్ విభాగం 2, యూబిడి విభాగం 1, గాజులరామారం సర్కిల్ 26 లో మొత్తం 4 దరఖాస్తులు స్వీకరించటం జరిగిందని తెలిపారు. ఎంజనేరింగ్ విభాగము 1,ఎలక్ట్రికల్ విభాగము 1, శానిటేషన్ విభాగము 1, టౌనప్లానింగ్ విభాగము 1 దరఖాస్తులు స్వికరించటం జరిగిందన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఈశ్వరిపురి కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపడతా : కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి

కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా డివిజన్ పరిధిలోని ఈశ్వరిపురి కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపడతానని స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అన్నారు. సోమవారం ఆయన,డివిజన్ లోని ఈశ్వరిపురి కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలసి ఆ కాలనీలో పాద యాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ.. ఈ పాదయాత్రలో కాలనీ వాసులు తన దృష్టికి తీసుకొచ్చిన అంతర్గత రోడ్ల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.సి సి రోడ్ల నిర్మాణం కొరకు ప్రతిపాద నలు అందించాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కాప్రా డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్, సిబ్బంది, ఈశ్వరిపురి కాలనీ అధ్యక్షు లు కృష్ణారెడ్డి, సభ్యులు వేణు చారి, కాలనీవాసులు, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి.అరుణ్, కిరణ్, యూత్ సభ్యులు మనోజ్ కుమార్, విజయ్ కుమార్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించాలి పంజగుట్ట ఏసీపీ మురళీకృష్ణ



బంజారాహిల్స్, మేజర్‌న్యూస్ : పంజగుట్ట ఏసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. మురళీకృష్ణను టీఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు నల్ల శివ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించాలని ఏసీపీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, పంజగుట్ట కనకదుర్గ ఆలయ ప్రతినిధులు అశ్విన్, సురేష్, రాజేష్ కుమార్, అజయ్, నరేష్, మహేష్, శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పంబి శ్రీనివాస్ నాయి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణ ఉద్యమ నాయకుడు పంబి శ్రీనివాస్ నాయి సోమవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి నాయి బ్రాహ్మణ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితులైన మదన్ నాయి వారు సహకారంతో రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఇతర కులస్తులు విచ్చలవిడిగా సెలూన్ బార్బర్ షాప్ పెట్టి నాయి బ్రాహ్మణుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెలూన్ పెడుతున్న వారిని ఏమనలేని పరిస్థితి ఉందని, ప్రభుత్వం నుంచి ఏదైనా జీవో ఉందా అని తిరిగి మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. అనంతరం మదన్ నాయి నాయకత్వంలో త్వరలో ప్రత్యేక జీవ కోసం నాయి బ్రాహ్మణ చేస్తున్న తరుణంలో భాగస్వామ్ని అవుతానని ప్రత్యేక జీవో తేవాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు మదన్ నాయి అన్నారు. రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాత ఆయన పరిపాలనలో కచ్చితంగా నాయి బ్రాహ్మణులకు అన్ని విధాలుగా ఆదుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## సీతాఫలమండి డివిజన్‌లో ఇష్టానుసారంగా నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. సీతాఫలమండి ఫ్లై ఓవర్‌ను ఆనుకొని పాత భవన నిర్మాణంపైనే అనుమతులు లేని నిర్మాణం కొనసాగిస్తున్నారు. మరొకటి శ్రీనివాస్ నగర్, శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వెనుకాల పరిమితులను అతిక్రమించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, యిప్పటికయినా సంబంధిత అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# గీతంలో ఎన్‌సిసి క్యాంపు

## కల్నల్ రమేష్ సరియాల్ నేతృత్వంలో.. సంయుక్త వార్షిక శిక్షణా శిబిరం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సంగారెడ్డిలోని 33 (తెలంగాణ) బెటాలియన్ ఎన్ సీసీ క్యాడెట్ల కోసం సంయుక్త వార్షిక శిక్షణా శిబిరం (సీఏటీసీ-) మే 26 నుంచి జూన్ 4, 2025 వరకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ (రుద్రారం) ప్రాంగణంలో నిర్వహించనున్నారు. పది రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిబిరంలో దాదాపు 600 మంది క్యాడెట్లకు తర్ఫీదు ఇస్తారు. సమిష్టి జీవనం, సమగ్ర అభివృ‌ద్ధికి ఈ శిబిరం విలువైన అవకాశాన్ని అందిస్తుందని ఆశిస్తున్నారు. నాయకత్వం, క్రమశిక్షణ, జట్టు కృషి, వ్యక్తిత్వ నిర్మాణం, జాతీయ సమైక్యత యొక్క బలమైన భావాన్ని పెంపొందించడానికి ఈ శిబిరాన్ని జాగ్రత్తగా రూపొందించారు. క్యాడెట్ల లో నాయకత్వ లక్షణాలు,బృంద స్ఫూర్తిని పెంపొందించడం, క్రమశిక్షణ, సహకారం, వ్యక్తిత్వ నిర్మాణాలను ప్రోత్సహించడం, సామాజిక సేవ, జాతీయ ఐక్యత స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యం గా నిర్దేశించుకున్నారు. ఇందులో భాగంగా డ్రిల్, ఆయుధ శిక్షణ, కాల్పులలో నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు సాహస కార్యకలాపాలు,శారీరక దారుఢ్యం వైపు క్యాడెట్ల ను ప్రేరేపిస్తారు.ఎన్ సీసీ బీ, సీ సర్టిఫికేట్ పరీక్షలకు క్యాడెట్లను సిద్ధం చేయడం, థల్ సైనిక్ క్యాంపు (టీఎస్సీ-2025), గణతంత్ర దినోత్సవ పెరేడ్ (ఆర్డీసీ-2026) వంటి ప్రతిష్టాత్మక శిబిరాలకు తగిన అభ్యర్థులను గుర్తించి శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే సాయుధ దళాలలో అవకాశాల గురించి అవగాహన కల్పించడం, అగ్నివీర్, ఇతర సైనిక ప్రవేశ పథకాల ద్వారా కెరీరలను ఎంపిక చేసుకునేలా ప్రేరేపిస్తారు. బాధ్యతాయుతమైన పౌరులుగా నడుచుకునేలా క్యాడెట్ల వ్యక్తిత్వాన్ని రూపొందిస్తారు.అనుభవజ్ఞులైన ఎన్ సీసీ అధికారుల పర్యవేక్షణలో నిర్మాణాత్మక, తీవ్ర శిక్షణ నిర్వహించనున్నారు.తొలి రోజు క్యాంపు





ఏర్పాటు, పత్రాల పరిశీలన, ఈ పదిరోజులలో చేపట్టే కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేస్తారు. శారీరక శిక్షణతో (పీటీ) ప్రారంభమయ్యే రెండు రోజు రోల్ కాల్స్ తో ముగియనుంది. ఈ శిక్షణ శిబిరాన్ని 33వ బెటాలియన్ ఎన్ సీసీ కమాండింగ్ ఆఫీసర్, క్యాంపు కమాండెంట్ కల్నల్ రమేష్ సరియాల్ మే 27 ఉదయం 9 గంటలకు అధికారికంగా ప్రారంభిస్తారు.క్యాడెట్లలో సృజనాత్మక వ్యక్తీకరణను ప్రోత్సహించడానికి సాయంత్రం వేళలో సాంస్కృతిక కార్యక్రమాలు, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలతో పాటు డ్రిల్, క్రాస్ కంట్రీ ఈవెంట్లను నిర్వహించనున్నారు. కల్నల్ రమేష్ నేతృత్వంలో నిర్వహించే ఈ క్యాంపులో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్-అకౌంట్స్ అధికారిగా కెప్టెన్ పి.విజయ, క్యాంప్ శిక్షణ అధికారిగా లెఫ్టినెంట్ ఆర్.మహేందర్ రెడ్డి, క్యాంప్ అడ్జటెంట్ గా లెఫ్టినెంట్ యాదగిరి వ్యవహరించనుండగా, గీతం తరఫున ఎన్ సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ ఎస్.అజయ్ కుమార్ పాల్గొననున్నారు. క్యాంపులో ఉన్న తమ పిల్లలను చూడాలనుకునే తల్లిదండ్రులకు సాయంత్రం 6.00 నుంచి 6.30 వరకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టీకరించారు. క్యాంపు జరిగినన్ని రోజులు క్యాడెట్లకు అవసరమైన వైద్య సదుపాయాన్ని కల్పిస్తామని, అయితే ఎటువంటి సెలవు మంజూరు చేయబోమన్నారు. ఈ శిక్షణా శిబిరం ఒక సుసంపన్నమైన అనుభవాన్ని అందిస్తుందని, దేశానికి సేవ చేయడానికి, బాధ్యతాయుతమైన పౌరులుగా, భవిష్యత్తు నాయకులుగా ఎదిగేందుకు క్యాడెట్లను శారీరక, మానసిక, నైతిక బలాలతో సన్నద్ధం చేస్తుందని అభిలషిస్తున్నారు.

## పుకార్లపై ఘాటుగా స్పందించిన హెచ్‌కెపి ఎంసి ప్రతినిధులు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : చర్మ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఉత్తమ గమ్యంగా ఎదుగుతున్న హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్, హాస్పిటల్ (హెచ్.కె పీఎంసీ) తాజాగా వస్తున్న ఆరోపణలను ఖండించింది. అత్యాధునిక సదుపాయాలు, నిష్ణాతులైన వైద్య బృందంతో అత్యుత్తమ సేవలందిస్తున్న తమ సంస్థపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలపై స్పష్టతనిచ్చారు. హెచ్.కె ఫార్మా, కాస్మోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు కార్తీక్ పూత, హర్షిత అజ్మీరా నాయక్ మీడియాతో మాట్లాడుతూ తమ సంస్థ సుదీర్ఘకాలంగా నిబద్ధతతో, నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ పేషెంట్లకు సేవలందిస్తోందని, అసత్య ఆరోపణలు కుట్రాత్మకంగా చేస్తున్నవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ ఎన్. నాగూర్ బాబు కూడా పాల్గొన్నారు. హెచ్.కె పీఎంసీ తెలంగాణ నుంచి ప్రారంభమై ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన సేవలను విస్తరించిందని, ఇది నమ్మకమే ఆధారంగా సాధ్యపడిందన్నారు. క్లినిక్లో డెర్మటాలజిస్టులు, అసిస్టెంట్ డాక్టర్లు, నైపుణ్యం కలిగిన నర్సులు, టెక్నికల్ ఎక్స్పర్ట్స్ అందుబాటులో ఉండి, ప్రతినిత్యం ఎంతో మందికి చికిత్సలు అందిస్తున్నారని వివరించారు. తాజాగా సంస్థపై కొన్ని వర్గాలు అసత్య ప్రచారాలు చేస్తుండటం బాధాకరమన్నారు. తమ వైద్య బృందం అర్హతలను పత్రాలతో చూపించామని, చికిత్సల టెక్నాలజీలో ఇటీవల జరిగిన మార్పులపై కూడా ప్రజలకు వివరంగా తెలియజేశామని చెప్పారు. తమపై నమ్మకంతో వస్తున్న పేషెంట్ల భద్రతకు, గోప్యతకు సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని వివరించారు. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దు. చికిత్స తీసుకునే ముందు మా క్లినిక్ను ప్రత్యక్షంగా సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకుని నిర్ణయం తీసుకోవాలి అని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా సంస్థ పారదర్శకత, విశ్వసనీయత పట్ల తమ దృఢనిబద్ధతను మరోసారి స్పష్టంచేశారు.

## శ్రీరామోజు శివకుమార్‌కు విశ్వకర్మ యంగ్ లీడర్ అవార్డు

హైదరాబాద్ కూకట్ పల్లి కి చెందిన శ్రీరామోజు శివ కుమార్ కు విశ్వకర్మ యంగ్ లీడర్ అవార్డు అందుకున్నారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన సభలో అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. ఏసీబీ క్రైమ్ కుమ్మరపల్లి కిరణ్ కుమార్ గరు సంస్థ తెలంగాణ అధ్యక్షుడు ఆకారపు శ్రీనివాస్, పుష్పగిరి, తెలంగాణ తల్లి రూపశిల్పి బీవీఆర్ చారి తదితరులు శివకుమార్ ని ఘనంగా సన్మానించారు. శివకుమార్ మాట్లాడుతూ ఈ వార్డు అందజేసిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## మౌలాలి కమాన్ -జెడ్ టీఎస్ రోడ్డులో వాహనాలు అనుమతించాలి

### బీఆర్ఎస్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి కమాన్ సమీపంలోని గోపాల్ నగర్ వద్ద ప్రధాన రహదారి పనులు పూర్తి అయినం దున పాత పద్ధతిలోనే వాహనాల రాకపోకల కు అనుమతించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.ఈ మేరకు సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం, జోగు శ్రీనివా స్, గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్ కుమార్ తదితరులు మల్కాజిగిరి సర్కిల్ కార్యాల యంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్ర మంలో సర్కిల్ ఈఈ లక్ష్మణ్ ను కలిసి విన్నవించారు. మౌలాలి కమాన్ -జెడ్ టీఎస్ మెయిన్ రోడ్డు మధ్యలో గోపాల్ నగర్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనుల కారణంగా దాదా వు నెల రోజులుగా ట్రాఫిక్ డైవర్షన్ చేశారని తెలిపారు. ఈ మెయిన్ రోడ్డు మూసి వేతతో వాహనదారులు, పాదచారులు, స్థానికులు చుట్టూ కాలనీలలో తిరుగుతూ తమ గమ్యా నికి చేరుకోవాల్సి వస్తుందని, దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనికి వెంటనే స్పందించిన ఈఈ లక్ష్మణ్ , సంబంధించిన కాంట్రాక్టర్ కు ఫోన్ చేశారు. రోడ్ పనులు పూర్తి అయినప్పటికీ, మరో మూడు రోజుల పాటు క్యూరింగ్ చేయాల్సి ఉంటుందని కాంట్రాక్టర్ సమాధానమిచ్చారు.మరి కొద్ది రోజులు ఆగాలని, ఆ తర్వాత పాత పద్దతిలోనే వాహనాలను అనుమతి స్తామని ఈఈ లక్ష్మణ్ తెలిపారు.

## పాటే ప్రాణం..!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :స్వరలహరి సంస్థ ఆధ్వర్యంలో పాటే ప్రాణం శీర్షికన పాటల విభావరి త్యాగరాయగానసభలో జరిగింది. ఏదో ఏదో పులకింత ..మదిలో మౌనరాగం..పాటలు పుష్ప విలాపం పద్యాలు ఆలపించారు.శకుంతల ..శాస్త్రి మోహన్ రావు యశస్వి పవన్ లక్ష్మణ్ జ్యోతిసాదు నిర్మల సంయుక్త జ్యోతి పాటలను పాడారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా యాదయ్య గౌడ్, కాసర్ల నాగరాజు ఎన్నిక





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సిపిఐ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా యాదయ్య గౌడ్, కాసర్ల నాగరాజు ఎన్నికైనారు. ఆదివారం రాత ఈసీఐఎల్ లోని బంజారా ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 4వ మహాసభలో మల్కాజిగిరి మండలం నుండి టీ.యాదయ్య గౌడ్, కాసర్ల నాగరాజు లను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో జిల్లా కౌన్సిల్ కు ఎన్నుకున్నందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలి పారు. అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పార్టీ చేసి పోరాటాలలో పాల్గొని, మరింత రెట్టించిన ఉత్సాహంతో పార్టీ పటి ష్టతకు పని చేస్తామని టీ.యాదయ్యగౌడ్, కాసర్ల నాగరాజు తెలిపారు

# న్యాయం జరిగే వరకూ పోరాడుతాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గొప్ప ఆశయాలతో నెలకొల్పిన మా సంస్థ ద్వారా సమాజానికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం ఫ్రంట్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫ్రంట్ చైర్మన్ ఎం సనా ఉల్లాఖాన్ ఇతర సభ్యులు ప్రొ. అన్వర్ ఖాన్, అడ్వకేట్ రాజలింగం, తన్వీర్ తదితరులతో కలిసి మాట్లాడారు.. మేలైన పాలనతోనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. గద్దర్ సారథ్యంలో నడిచిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ లో ఒక భాగమే మా సంస్థ అన్నారు. సాధించిన తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ బీసీ ముస్లిం ఉద్యమకారులకు గుర్తింపు లేదని ఆవేదన చెందారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనువాద ప్రవేశానికి పాలకులు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పాలకులు అనుకున్నవే జరుగుతాయని అన్నారు. త్వరలో తాము నగరంలోని అన్ని డివిజన్లో సమావేశాలు నిర్వహించి సంస్థను పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నేతలు అబ్దుల్లా ,విజయ్ కుమార్, రమేష్, ఖదీర్, నజీర్, నరసింహారావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల మృతదేహాలను వెంటనే బంధువులకు అప్పగించాలి : ప్రజాసంఘాలు

## మృతదేహాలను చూసి కేంద్రం భయపడడం సిగ్గుచేటు

జవహర్ నగర్, మేజర్న్యూస్ః చత్తీస్గడ్లోని నారయణపూర్లో గత వారం జరిగిన ఎనకౌంటర్లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలను వెంటనే కుటుంబసభ్యులకు అప్పగించాలని ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, చత్తీస్గడ్ రాష్ట్రాల బీజేపీ ప్రభుత్వ పాలకులు అనుసరిస్తున్న తీరును ఖండిస్తూ అదివాసి సంఘీభావ హక్కుల వేదిక పిలుపు మేరకు సోమవారం జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని మహనీయుల విగ్రహల వద్ద పిఓడబ్ల్యూ (విముక్తి)పెర్క సునిత అధ్యక్షతన నిరసన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ...మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు, మరికొంత మంది మావోయిస్టుల మృతదేహలను చూసి కేంద్రం భయపడుతొందన్నారు. మరణించిన మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించకుండా పోలీసు అధికారులతో భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు మృతదేహలను అప్పగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారి మండిపడ్డారు. మృతదేహల పట్ల అనుసరిస్తున్న కనీస విలువలను, బాధ్యతను పాటించకపోవడం మూర్ఖత్వమేనని పేర్కొన్నారు. మృతదేహల కోసం వారం రోజులుగా కుటుంబసభ్యులు ఆసుపత్రుల చుట్టు తిరుగుతూ పడిగాపులు పడుతున్నారని ఆవేధనవ్యక్తం చేశారు. మృతదేహాలను తరలించేందుకు అధికారులు అడ్డంకులు



సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. మృతదేహాలను అప్పగించకపోతే దేశవ్యాప్తంగా పెద్దెత్తున ఆందోళనలు చేస్తారని హెచ్చరించారు. కేంద్రం స్పందించి ఆపరేషన్ కగార్ ఎత్తివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రజా కవి, రచయిత, కళాకారుడు ఎసకె మీరా, షేక్ షావలి, దర్శనం యాదగిరి, శివన్నారయణ, బిర్రు యాకస్వామి, సుప్రియ రెడ్డి, అల్లూరి సావిత్రి, పాషామీయా, బండకింది సింగరయ్యగౌడ్, బేబక్క, మల్లిక, నాగేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యంగ్ లీడర్ అవార్డు అందుకున్న శ్రీరామోజు శివకుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత 22 ఏళ్ళుగా ప్రజా సేవకే అంకితమై, సామాజిక స్ఫూర్తితో ప్రజా సేవ చేస్తూ, విద్యార్థి విభాగం నాయకుడిగా విద్యార్థులకు తన సహాయ సహకారాలు చేస్తున్న హైదరాబాద్ కూకట్ పల్లి చెందిన శ్రీరామోజు శివ కుమార్ కు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తరవున విశ్వకర్మ యంగ్ లీడర్ అవార్డు అందజేశారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవ సందర్భంగా, సోమవారం హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన వార్షికోత్సవ సభలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు శ్రీ రామోజు శివకుమార్ అందుకున్నారు. ఏసీబీ క్రైమ్ కుమ్మరపల్లి కిరణ్ కుమార్, సంస్థ తెలంగాణ అధ్యక్షుడు ఆకారపు శ్రీనివాస్, వుప్పగిరి, తెలంగాణ తల్లి రూపశిల్పి బీవీఆర్ చారి తదితరులు శివకుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తన ఇన్నేళ్ళుగా తాను చేస్తున సేవలను గుర్తించి, తనకు ఈ అవార్డు అందజేసిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారికి కృతజ్ఞతలు తెలువుతూ,ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లోను నిరంతరం ప్రజాసేవలో ముందుండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు .

## ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి...ఎప్పుడు పరిష్కరిస్తారు...?

- ప్రజావాణిలో అధికారులను నిలదీసిన కార్పొరేటర్ శ్రవణ్
- నాలా నిర్మాణంలో భూమి కోల్పోయిన యజమానులకు నష్ట పరిహారం ఎప్పుడిస్తారో చెప్పాలి : కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని , ఇంకా ఎప్పుడు పరిష్కరిస్తారో చెప్పాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ అధికా రులను నిలదీశారు.సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆయన పాల్గొని, మల్కాజిగిరి డివిజన్ లో నెలకొన్న వివిధ సమస్యలపై ఆయన అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ.. మల్కాజిగిరిలో వీధిదీపాల నిర్వ హణ అధ్వాన్నంగి మారిందని, నాలా పనులు సగంలో ఉన్నాయని తెలిపారు. ఎస్ పీ నగర్ లో చేపట్టిన నాలా నిర్మాణ పనులలో భూమి కోల్పోయిన యజమానులకు తగిన నష్ట పరిహారం క్రింద ఇవ్వాల్సిన టీడిఆర్ ఫైల్స్ కమిషనర్ వద్ద మూలుగుతున్నాయని ఇక నైనా అధికా రులు స్పందించి చర్యలు తీసు కోవాలని కోరారు. వర్షాకాలం మొదలవుతు న్నా ఇప్పటి వరకూ డిసైలటింగ్ పనులు పూర్తి కాలేదని తెలిపారు. దోమల నివారణ కు కోల్డ్ ఫాగింగ్ పై నిర్ణయం



తీసుకోవాలన్నా రు. ఇకనైనా జీహెచ్ఎంసీ మేయర్, కమిషన ర్, అధికారులు మల్కాజిగిరి డివిజన్ సమ స్యలపై దృాఎష్టి సారించాలని కార్పొరేటర్ శ్రవణ్, జీహెచ్ఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు

## ఓ ...దేవీ ఏమి కన్నులు నీవి!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : స్వర గోవిందం సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో సినీసంగీత విభావరి మధురంగా సాగింది.టి. గోవింద్ ఆధ్వర్యంలో పూవై విరిసిన పున్నమి వేళ బిడియము నీకేలా బేలా – శీర్షికన పాటల వేడుక జరిగింది.రాజ్యలక్ష్మి సరోజా రవిమన్యు హరి విమల దయాకర్...పాటలు ఆలపించారు.ఓ దేవీ ఏమి కన్నులు నీవి..ఎనలేని ఆనందం ఈ రేయి. .రావాలి రావాలి రమ్మంటే రావాలి రావాలి...ఆ మబ్బు తెరలలోన దాగుంది చందమామ.. మనసే వెన్నెలగా మారేను లోలోన. ..తదితర మెలోడీ సాంగ్స్ సింగర్స్ ఆలపించారు. చక్రవర్తి సంగీత సహకారం అందించారు.తారక రామారావు 102 జయంతిని పురస్కరించుకుని ఈ పాటల పండుగ జరిగింది.

## షేక్ మస్తాన్బీని పరామర్శించిన ప్రజాసంఘాల ప్రతినిధులు



జవహర్ నగర్చ మేజర్న్యూస్ః జవహర్ నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ కమిటి వైస్ చైర్మన్, కార్మిక మహిళా సమాఖ్య వ్యవస్థాపకురాలు షేక్ మస్తాన్బీ గత వారం రోజులుగా తీవ్ర మోకాలి నొప్పితో బాధపడుతు శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈసమాచారం తెలుసుకున్న జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజా సంఘాల నాయకులు బిర్రు యాకస్వామి, సుప్రియరెడ్డి, అల్లూరి సావిత్రి, పెర్క సునీత, కొన్నె వేణు, షేక్ షావలి తదితరులు సోమవారం బాలాజీనగర్లోని ఆమె నివాసంలో మస్తాన్బీని పరామర్శించారు. మోకాలి నొప్పికి జరిగిన ఆపరేషన్ గురుంచి అడిగి తెలుసుకున్నారు.

## రూ .8 లక్షల విలువైన ఆపిల్ ఫోన్ విడిభాగాలు స్వాధీనం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విశ్వసనీయ సమాచారం మేరకు అబిడ్స్ పోలీస్ అధికారులు మొబైల్ ఫోన్ లకు ప్రసిద్ధి చెందిన జగదీష్ మార్కెట్ లోని దుకాణాలపై దాడులు చేసి అనుమానాస్పద ఆపిల్ ఐ ఫోన్ విడిభాగాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ. 8 లక్షలు వరకు ఉంటుందని అధికారులు పత్రికా ప్రకటనలో వెల్లడించారు. నిందితుల్లో ఇద్దరు గత ఏడాది సైతం ఇదే నకిలీ మొబైల్ ఫోన్ విడిభాగాలు అమ్ముతూ పట్టుబడినట్లు వారు తెలిపారు. విడిభాగాలను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసును నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిందితులు ఎండి హర్షద్(36), ఎండి సర్ఫరాజ్(24), విక్రమ్ సింగ్(31), నాథరాం(25), సురేష్ కుమార్(25)లుగా తెలిపారు. సెంట్రల్ జోన్ డిసిపి కే శిల్పావళి, అబిడ్స్ డివిజన్ ఏసిపి పి ప్రవీణ్ కుమార్ ల ఆదేశానుసారం తాము ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అబిడ్స్ ఇన్స్పెక్టర్ ఎస్.ఏ ఇమ్మానుయేల్ తెలిపారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఎస్ఐ గౌరేందర్ గౌడ్ , ఏ ఎస్ ఐ మహేష్, కానిస్టేబుల్ వినయ్ కుమార్ ,మల్లికార్జున్, పృాఎథ్విరాజ్ లకు రివార్డ్ ఇవ్వనున్నట్లు చెప్పారు.

# జితారా.ఏఐలో కీలక నియామకం

## రిటైల్ ఏఐ రంగానికి నూతన దిశ చూపించేందుకు రవి భూషణ్ ఓజా



ZITHARA.AI
Accelerated Growth

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ సంస్థ జితారా.ఏఐ, ప్రొడక్ట్ ఇంజినీరింగ్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్గా రవి భూషణ్ ఓజాను నియమించింది. ఆభరణాలు, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, రియల్ ఎస్టేట్, వెల్నెస్, లగ్జరీ, మోడరన్ రిటైల్ వంటి విభిన్న రంగాల్లో ఆఫ్లైన్ ప్రాధాన్యత ఉన్న వ్యాపారాలకు ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించాలన్న లక్ష్యంతో జితారా ఈ నియామకాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా సంస్థ సహవ్యవస్థాపకుడు వరుణ్ కశ్యప్ మాట్లాడుతూ రిటైల్ రంగంలో నూతన తరహా డిజిటల్ పరిష్కారాలను రూపొందించడంలో రవికి ఉన్న అనుభవం మాకు ఎంతో సహాయపడుతుంది. అతని రాకతో జితారా ఎదుగుదలలో కొత్త అధ్యాయం మొదలవుతుంది అన్నారు. అలానే సహ వ్యవస్థాపకురాలు శ్రీదేవి రెడ్డి పేర్కొంటూ ప్రతి రోజు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా, స్థానిక స్థాయిలో పనిచేసే వ్యాపారాల కోసం వేగంగా పరిష్కారాలు రూపొందించేందుకు రవి మాకు కీలకంగా మారతారు అని తెలిపారు. జితారాలో తన కొత్త బాధ్యతలపై స్పందించిన రవి భూషణ్ ఓజా మాట్లాడుతూ డిజిటల్ పరివర్తనలో మరచిపోయే స్థాయిలో ఉన్న చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం ద్వారా అభివృాఎద్ధికి బాటలు వేయాలన్న జితారా లక్ష్యం నన్ను ఆకట్టుకుంది. ఈ లక్ష్యంతోనే నేను జితారాలో చేరాను అని చెప్పారు. ఎంటర్ప్రైజ్ సాఫ్ట్వేర్, క్లౌడ్ ఆర్కిటెక్చర్, ఏఐ ఆధారిత సాస్ ఉత్పత్తుల అభివృాఎద్ధిలో రవికి 14 సంవత్సరాల అనుభవం ఉంది. గతంలో కాలిబర్ టెక్నాలజీస్లో కీలక భాధ్యతలు నిర్వహించారు. ఇకపై కస్టమర్ అనుసంధానం, ఆటోమేషన్, వ్యక్తిగతీకరణ, తక్షణ నిర్ణయాల వ్యవస్థలు వంటి రంగాల్లో జితారా సాంకేతికతకు ఆయన నాయకత్వం వహించనున్నారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ను మరో చోటుకు మార్చాలి

## మేకల రాముయాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని యాదవ్ నగర్ లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు మరమ్మతు పూర్తి చేసి, దానిని పక్కనే మరో చోట ఏర్పాటు చేయాలని స్థానిక బిఆర్ఎస్ నేత మేకల రాముయాదవ్ కోరా రు. ట్రాన్స్ కో ఏఈ రవీందర్ సోమవా రం యాదవ్ నగర్ లోని ప్రమాదకరమైన విద్యు త్ ట్రాన్స్ ఫార్మర్ ను పరిశీలించారు. త్వరలో దీనిని పక్కకు జరిపి మరమ్మతులు చేస్తా మ ని ఏఈ తెలిపారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ...ఇటీవలే మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు యాదవ్ నగర్ పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మరమతులు చేయాలని తాను విద్యుత్ అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. స్పందించిన అధికారులు,



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను పరిశీలించారని తెలిపారు. త్వరలో దీనిని పక్కకు జరిపి మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ మెన్ తో పాటు స్థానిక బీఆ ర్ఎస్ నాయకులు గొల్లపల్లి కృాఎష్ణగౌడ్, కిట్టు, మల్లేష్ యాదవ్, మర్రి శీను తదితరులు పాల్గొన్నారు.

# పీజీడీఎం విద్యావేదికలో సమగ్ర కోర్సులు

BADRUKA™
SCHOOL OF MANAGEMENT
Inspire | Ignite | Innovate





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని భద్రుకా నిర్వహణ విద్యాసంస్థ, తమ పీజీడీఎం విద్యావేదికలో చేరదలచిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల కోసం, ఈ నెల 31న, శనివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక ముఖాముఖి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం బేగంపేటలోని ది మనోహర్ హోటల్లోని క్రిస్టల్ ప్యాలెస్ ఏ అనే ప్రాంగణంలో జరగనుంది. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ : 96292 53274 భద్రుకా నిర్వహణ విద్యాసంస్థ అందిస్తున్న ప్రధాన విద్యావేదిక పీజీడీఎం, దేశ ప్రాధాన్య విద్యాసంస్థల నియంత్రణ మండలి అనుమతి పొందిన నివాసాధారిత కోర్సు. రెండు సంవత్సరాల పాటు కొనసాగే ఈ కోర్సులో ప్రవేశించదలచిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇది విలువైన అవగాహన కార్యక్రమం. కోర్సు వివరాలు, విద్యాసంస్థ వసతులు, బోధన విధానాలు మొదలైన విషయాల్లో స్పష్టత కోసం ఈ సమావేశం గొప్ప అవకాశంగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యాంశం – అర్హత ఉన్న అభ్యర్థులకు ఇరవై శాతం వరకు విద్యావేతన మినహాయింపు కల్పించబడుతుంది. విద్యార్హతలు, ప్రవేశ పరీక్ష ఫలితాల ఆధారంగా అదనంగా ప్రతిభాధారిత మినహాయింపులు కూడా లభిస్తాయి. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు డీనుతోపాటు అంతర్జాతీయ స్థాయి బోధక బృా ఎందంతో నేరుగా సంభాషించే అవకాశం ఉంటుంది. కోర్సు బోధన విధానం, భవిష్యత్తు ఉద్యోగావకాశాలు, విద్యా సహాయ వ్యవస్థ వంటి అంశాలపై సమగ్రమైన సమాచారం ఇవ్వబడుతుంది. ఈ సందర్భంగా డీన్ డాక్టర్ ప్రభు అగర్వాల్ మాట్లాడుతూ నూతన తరానికి నిర్వహణ రంగంపై అవగాహన కల్పించి, వారిని భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో మా సంస్థ పనిచేస్తోంది. శీఘ్ర ప్రవేశ అవకాశాలతోపాటు, మినహాయింపు ప్రయోజనాల ద్వారా, ఉత్తమ విద్యను అందించడమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు తమ విద్యార్హత పత్రాలు, గుర్తింపు పత్రాలు, ప్రవేశ పరీక్ష ఫలితాలు తదితర అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలి. వ్యక్తిగత సందేహాల నివృాఎత్తికి, సన్నిహిత మార్గదర్శనానికి, సరైన విద్యా నిర్ణయాల కోసం ఇది మేలైన వేదిక. పీజీడీఎం విద్యావేదిక, పారిశ్రామిక అవసరాలను దృాఎష్టిలో ఉంచుకొని రూపొందించబడినది. విద్యార్థులు సూత్రాలు నేర్చుకొని, వాటిని వ్యావహారికంగా అన్వయించుకునే సామర్థ్యం సంపాదించగలుగుతారు. విద్యాసంస్థలోని నిపుణ బోధకులు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన విద్యాసంస్థల నుంచి వచ్చినవారు. ప్రతి విషయంపై పూర్తి అవగాహన కల్పించే విధంగా 15 రోజుల శిక్షణా బ్లాకుల ద్వారా బోధన సాగుతుంది. అంతేకాకుండా, ప్రత్యేక ఉద్యోగ సహాయక విభాగం ద్వారా జీవిత చరిత్ర రచన, శిక్షణావకాశాలు, నియామకాల వరకు విస్తృాఎత సేవలు అందిస్తారు. ప్రత్యక్షంగా పరిశ్రమ అనుభవం పొందేందుకు ప్రాజెక్టులు, మెంటారు పద్ధతుల ద్వారా విద్యార్థులు మౌలిక నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారు. హైదరాబాద్లో ఉన్న ఈ విద్యాసంస్థ, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో అనేక నవోత్తర విధానాలు పాటిస్తోంది. స్మార్ట్ నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంతో పాటు, సామాజిక సమానత్వం, పర్యావరణ హిత సాధనకు విద్యను పునఃస్వరూపించడమే లక్ష్యం. వేగంగా మారుతున్న ఆధునిక వాణిజ్య ప్రపంచానికి తగిన నూతన ప్రమాణాలను స్థాపించాలన్న సంకల్పంతో సంస్థ ముందుకు సాగుతోంది.

## నిస్వార్థసేవకులకే డా.కేయన్ఆర్ పురస్కారం : గణేష్బాబు




ముషీరాబాద్, మేజర్ న్యూస్ః నిస్వార్థంగా సామాజిక సవే చేస్తున్నవారిని డా.కేయన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ గుర్తించి గౌరవిస్తుంది. సంస్థ ఛైర్మెన్గా కొండపి గణేష్ బాబు వ్యవహరిస్తున్నారు. గణేష్ బాబు తండ్రి డా.కేయన్ ఆర్ వృత్తి విశ్రాంత ఇంజనీర్ . బీహెచ్ పీవీ విశాఖపట్నంలో ఉద్యోగబాధ్యతలు నిర్వహించారు. తన తండ్రిపేర 'లెజెండ్ డాక్టర్ కొండపి నాగేశ్వరరావు పురస్కారం' ప్రారంభించిన్నట్లు గణేష్ బాబు పేర్కొన్నారు. బీహెచ్పీవీ విశాఖపట్నంలో ప్రథమ ఆక్సిజన్ ప్లాంట్స్ను 1975లోనే ఏర్పాటు చేసేందుకు ఇంజనీర్ డా.కేయన్ఆర్ విశేష కృషిచేసరని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా ఉచిత హోమియో వైద్యులుగా అనేకమంది ప్రాణాలు కాపాడి వైద్యంలోనూ తనదైన ముద్ర వేసారని అన్నారు. మిహిర–మాసపత్రికలో 2 దశాబ్దాలుగా హోమియో వైద్యవిధానాలపై డా.కేయన్ఆర్ విస్తృతంగా రచనలు అందిస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థసేవకు 'లెజెండ్ డాక్టర్ కొండపి నాగేశ్వరరావు పురస్కారం'ను ప్రతిసంత్సరం అందిస్తామని గణేష్బాబు తెలిపారు.

## చేనేత రంగం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు డిమాండ్**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యతగల చేనేత రంగం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సమాజంతోనే పుట్టిన చేనేత వృాఎత్తి పాలకుల నిర్లక్షం కారణంగా రాను రాను నిర్వీర్యం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగానికీ ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు ఈ వృాఎత్తి ఆధునీకరించి చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు చేనేత రంగాన్ని పరిరక్షించాలి తదితర డిమాండ్లలపై తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. సిపిఐ ఎంఎల్ నెల్లికంటి సత్యం, చేనేత రంగ నిపుణులు దొంతి నర్సింహ్మారెడ్డి, సిపిఐ(ఎం)సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ చేరుపల్లి సీతారాములు, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నరసయ్య, చేనేత సంఘాల నాయకులు కర్నాటి ధనంజయ, చిక్క దేవాదాసు , రాపోలు జగన్, దాసు సురేష్, రాపోలు వీర మోహన్,ఏశాల అశోక్, కోట రాజయ్య, జల్లి రాములు, పెండెం సర్వేశం, చేపూరి ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు డీఎస్పీగా ప్రభాకర్ బాధ్యతల స్వీకరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పటాన్చేరు నియోజకవర్గానికి కొత్తగా నియమితులైన డీఎస్పీ ప్రభాకర్ ఈరోజు అధికారికంగా తన బాధ్యతలను స్వీకరించారు. పోలీసు శాఖలో అనుభవం కలిగిన అధికారి అయిన ప్రభాకర్ను ప్రజలకు న్యాయం చేసే ధ్యేయంతో పనిచేసే పోలీసుగా అభివర్ణిస్తున్నారు. నియమితులైన వెంటనే జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పర్యాయ కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి, టెలికాం బోర్డు సభ్యులు బైండ్ల కుమార్ డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు శాఖలో ఆయన విధేయత, నిజాయితీ, ప్రజల పట్ల సమాన దృాఎక్కోణం అనుసరించే ధోరణికి అభినందనలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు నిలబెట్టేందుకు ప్రభాకర్ గారి నాయకత్వం కచ్చితంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది అంగడి బాలరాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాసేవా భావనతో కూడిన పోలీసు వ్యవస్థకు ప్రభాకర్ లాంటి అధికారుల అవసరం ఉందని కొనియాడారు. అలాగే బీజేపీ జిల్లా మహిళా మోర్చా సభ్యురాలు, దిశా కమిటీ సభ్యురాలు కే. సుజాత మాట్లాడుతూ మహిళల రక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాల్లో డీఎస్పీ ప్రభాకర్ ప్రత్యేక దృాఎష్టి పెట్టాలని ఆకాంక్షించారు.

# పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో తాము చదువుకున్న విద్యాసంస్థలను కాపాడేందుకు ముందుకు రావాలని హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, ధర్మవం త్ విద్యాసంస్థల ట్రస్టీ ఎస్ గైబు వల్లి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాతబస్తీలోని యాకుత్ పురలో నిర్వహించబడుతున్న 125 సంవత్సరాల చరిత్ర గల ముఫిదుల్ ఆనమ్ ఎయిడెడ్ ప్రాథమిక బాలికల పాఠశాల, ధర్మవంత్ హిందీ విద్యా సంస్థలైన ఎయిడెడ్ డిగ్రీ, పాఠశాలలతో పాటు ఇంటర్, పి.జి.కాలేజీలను కాపాడుకోవాలని అన్నారు. గతంలో ధర్మవంత్ హిందీ విద్యాసంస్థలకు మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న ఎమ్.ప్రభు ఫైజల్ బల్లాలతో కుమ్మక్కై ధర్మవంత్ హిందీ విద్యా సంస్థలైన ఎయిడెడ్ పాఠశాలలు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీతో పాటు ఇంటర్, పి.జి. కాలేజీల భవనాలను,గ్రౌండ్, గార్డెన్స్ లను కబ్జా చేసి వాటిలో వున్న కొన్ని భవనాలను కూల్చి వేశారని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. కాగా ఈ నెల 20న తేదీన ముఫిదుల్ ఆనమ్ విద్యాసంస్థల కిటికీలను, గోడలను కూల్చడంతో పాటు దారి లేకుండా టీన్ ద్వార మూసేసారని వివరించారు. వంద సంవత్సరాల చరిత్ర గల మాతా మందిరం , హనుమాన్ టెంపుల్ మూసి వేశారని తెలిపారు. దాదావు మూడు వందల కోట్ల రూపాయలు విలువచేసే ప్రాంగణంను ఫైజల్ బల్లాల కబ్జా చేయడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని చెప్పారు. పేదల విద్యాసంస్థగా హైదరాబాద్ లో పేరు ప్రఖ్యాతులు కలిగిన 100 సంవత్సరాల చరిత్ర గల ధర్మవంత్ ఎయిడెడ్ విద్యాసంస్థలు మరియు 125 సంవత్సరాల చరిత్ర గల ముఫిదుల్ ఆనమ్ ఎయిడెడ్ విద్యాలయాలలో పూర్వ ముఖ్యమంత్రి టి. అంజయ్య, పూర్వమంత్రులు ఇంద్రారెడ్డి, మాధవరెడ్డి, పూర్వ హైదరాబాద్ మేయర్ తీగల క్రిష్ణారెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రచయిత సుద్దాల అశోక్ తేజ తో పాటు దేశ విదేశాలలో డాక్టర్లుగా, లాయర్లుగా, ప్రొఫెసర్లుగా, ఇంజనీర్లుగా, ఆడిటర్లుగా, వ్యాపారస్తులుగా తదితర విభాగాలలో ఉన్నత శిఖరాలకు వెళ్ళడం జరిగిందని గుర్తు చేశారు. ఇక్కడ చదివి ఉన్నత శిఖరాలకు వెళ్ళిన పూర్వ విద్యార్థులు కబ్జాదారుల నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవంత్ ఎయిడెడ్ విద్యాసంస్థల మరియు ముఫిదుల్ ఆనమ్ విద్యాలయాల మేనేజింగ్ ట్రస్టీ, కరస్పాండెంట్, హిందీ ప్రచారసభ హైదరాబాద్ పరీక్షా సంచాలకులు ప్రొ సురేష్ పురీ, హిందీ ప్రచారసభ హైదరాబాద్ కోశాధ్యక్షుడు గిరిధర్ రావు, స్పెషల్ ఆఫీసర్ శృావతికాంత్ భారతి, ఉద్యోగ సంఘం సభ్యులు, తెలంగాణ హిందీ ప్రచారసభ అధ్యక్షుడుకె.రామచందర్, సెక్రటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకారం అవసరం

చార్మినార్, మేజర్ న్యూస్: ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకారం అవసరం ఎంతో అవసరమని బహదూర్ పుర మండల డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్,శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి నారాయణ అన్నారు.సోమవారం నాడు పాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పాఠశాల నుంచి బడి మానేసిన విద్యార్థులను,బడిబయట పిల్లలను ఓపెన్ పదవ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ లలో చేర్పించాలని కోరారు. 2025-26 విద్యా సంవత్సరం లో విద్యార్థులను నేర్పించడానికి జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమం లో ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని అన్నారు.అన్ని రంగాల్లో శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల హైదరాబాద్ లోనే ఆదర్శవంతమైన పాఠశాల గా నిలపడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ గణితోపాధ్యాయులు ఎస్.అనురుద్దరావు, స్కూల్ అసిస్టెంట్ ( తెలుగు) డాక్టర్.ఎస్. విజయ భాస్కర్, ఉపాధ్యాయురాళ్ళు సంధ్య, అంజలి,మంజుల , శ్రీదేవి,ప్రేమిల పాఠశాల



జూనియర్ అసిస్టెంట్ లు అనిల్, సుధేష్ణ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# విఎన్ఆర్ విజేఐఈటీ డాక్టర్ ఫిక్సిట్ ఇన్సిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్సిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సోమవారం డిలైట్ గ్రూప్ కు చెందిన డాక్టర్ ఫిక్సిట్ ఇన్సిట్యూట్ తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంపై విఎన్ఆర్ విజెఐఈటీ ప్రిన్సిపల్ డా.సి.డి. నాయుడు. డా. ఫిక్సిట్ ఇన్సిట్యూట్ ప్రెసిడెంట్ మెహుల్ కిరిట్ పారిఖ్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మెహుల్ కిరిట్ పారిఖ్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విఎన్ఆర్ విజెఐఈటిలో స్ట్రక్షరల్ రిహాబిలిటేషన్, ప్రొటక్షన్ కోసం ఒక శిక్షణా, అనుభవ కేంద్రాన్ని డా. ఫిక్సల్ ఇన్సిట్యూట్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులు సాంకేతిక రంగంలో చోటు చేసుకుంటున్న అభివృద్ధిని తెలుసుకే అవకాశముందని అన్నారు. సి.డి.నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు కొత్త విషయాలను అధ్యయనం చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ బ్రాంచ్ అధిపతి డా. రాముజీ, డా. ఫిక్సిట్ ఇన్సిట్యూట్ శిక్షణాధిపతి తర్జీ ప్రతిమ్ బెనర్జీ. ప్రాంతీయ శిక్షణ మేనేజర్ గౌతమ్ సూర్, శిక్షణ మేనేజర్ సీమీ పి. సామ్మట్టి, విఎన్ఆర్ విడెఐటి డైరెక్టర్ ఫర్ అడ్వాన్స్ మెంట్ డా. బి. చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

హయత్ నగర్, మేజర్ న్యూస్: సుచిత్ర వాసవి సేవాదళ్ సుచిత్ర కొంపల్లి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామంలో 700 మందికి నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మశెట్టి శివ కుమార్, ఉప్పల నాగరాజు, వెంకటేశం, నాగరాజు, శ్రీనివాస్, ర మేశ్, నాగేశ్వర్, బిక్షపతి, కిష్టయ్య, పవన్ కుమార్, ఉప్పల రమేశ్, లక్ష్మణ్, గిరిధర్ ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగా ర్యాలీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన త్రివిధ దళాలకు మద్దతుగా సిటిజన్ ఫర్ నేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థిరంగా ర్యాలీ నిర్వహించారు. సోమవారం దిల్సుఖ్నగర్ బస్ స్టాప్ వద్ద ఉన్న కనకదుర్గ ఆలయంలో పూజలు నిర్వహించి కొత్తపేట అష్టలక్ష్మి దేవాలయం కమాన్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి మల్కాజ్గిరి, చేవెళ్ల ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అప్పల ప్రసాద్ జి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ త్రివిధ దళాల విజయాలు ప్రతి భారతీయుడు గుండెను గర్వంతో నింపుతాయని అన్నారు. మన యువత ఈ తరహా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సైనికుల త్యాగాన్ని గుర్తించాలని చెప్పారు. సిటిజన్ ఫర్ నేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థిరంగా ర్యాలీ మాజీ సైనికుల, నేవీ, ఆర్ఎస్ఎస్ కలిసి నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, నావి సైనికులు, రంగారెడ్డి జిల్లా అర్బన్, రూరల్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజ్ భూపాల్ గౌడ్, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, అందాల శ్రీరామ్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగా మధుసూదన్ రెడ్డి, ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా,డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజన్స్, వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు, యువత ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్ కు కేంద్రమంత్రి వచ్చారు. యూసఫ్ గుడ లోని మైక్రో ,చిన్న మరియు మధ్యస్థ వ్యాపారాల సంస్థ కార్యాలయం లో ఈ వ్యాపారాల ఎక్సిబిషన్ ఏర్పాటు చేసారు. ఈ స్టాల్ సముదాయాన్ని కేంద్ర మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ మంత్రి జీతన్ రామ్ మాన్ హాజరయ్యారు.. ఆయన మాట్లాడుతూ చిన్న, సూక్ష్మ వ్యాపారాలు అన్ని గ్రామాల్లో తీసుకెళ్లాలని సూచించారు. ఈ రకంగా ప్రతీ గ్రామం లో ఎవరి కి వారు తమ కాళ్ళ పైన నిలబడి, సగర్వంగా సమాజం లో ఎదగాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట కార్యదర్శి జయశ్రీ, బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి కేంద్ర మంత్రి కి ఆహ్వానం పలికారు. ప్రకృతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మాధవ రావు, కిరణ్. పాల్గొన్నారు. కేంద్ర పసువు బోర్డు వారు పసువు క్లస్టర్ , వెదురు క్లస్టర్ కు సంబంధించిన ఉత్పత్తుల ను ప్రకృతి స్వచ్ఛంద సంస్థ కు కేటాయించారు. ఈ సంస్థ తో పాటు ఇంకా కొన్ని స్వచ్ఛంద సంస్థల కు కూడా కేంద్ర పసువు బోర్డు ఉత్పత్తులను కేటాయించింది. ఈ రోజు ప్రకృతి స్వచ్ఛంద సంస్థ వారు తయారు చేసిన ఉత్పత్తుల ఎక్సిబిషన్ ను కేంద్ర మంత్రి ఆరంభించారు. ఈమెరకు గీతామూర్తి ఈ వివరాలను తెలిపారు.
:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# యువకులకు క్రికెట్ కిట్ల అందజేత ఎమ్మెల్యే



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: విద్యార్థులు, యువకులు చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలని యాకుత్పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో యువతకు ఉచితంగా స్పోర్ట్స్ కిట్లును ఎమ్మెల్యే అందజేశారు. జీహెచ్ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్లో పాల్గొన్న వారందరికీ ఉచితంగా కిట్స్ అందజేస్తున్నామని చెప్పారు. వీటితో యువకులు తమ ఆట తీరును మెరుగుపరుచుకోవచ్చని అన్నారు.

# కూలబడిన ఫతేనగర్ బ్రిడ్జి మెట్లు

● పలువురు పాదచారులకు గాయాలు ● భయాందోళనలకు గురైన ప్రజలు ● అధికారుల నిర్లక్ష్యమంటున్న స్థానికులు ● విస్తరణ పనులపై నీలినీడలు





సనత్ నగర్,మేజర్ న్యూస్:సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి మెట్లు ఒక్కసారిగా కూలబడ్డాయి.దీంతో పలువురు పాదచారులు గాయపడ్డారు.ఆకస్మికంగా జరిగిన ఈ దుర్ఘటనతో పరిసర ప్రాంతాల ప్రజలతోపాటు వాహనదారులు ఆందోళనకు గురయ్యారు .సంఘటన స్థలానికి చేరుకున్న సనత్ నగర్ పోలీసులు ప్రజలకు ధైర్యం చెప్పి ప్రమాద ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఎవరు అటుగా రాకపోకలు సాగించకుండా సీజ్ చేశారు.ఈ విషయమై పలువురు స్థానికులు మాట్లాడుతూ అమీర్ పేట-బాలానగర్ ప్రాంతాలను కలువుతూ ముప్పై సంవత్సరాలకు ముందు ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించారని తెలిపారు.గత కొద్ది సంవత్సరాలుగా సరైన నిర్వహణ లేక బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందన్నారు.గత బిఆర్ఎస్ హయాంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి పేరిట శంకుస్థాపనలు చేశారని,అయితే ఇప్పటి వరకు అందుకు సంబంధించి ఒక ఇటుక కూడా కదలలేదని ఆరోపించారు.బ్రిడ్జి విస్తరణపై నీలినీడలు కమ్ముకున్నాయని అసహనాన్ని వ్యక్తపరిచారు.అదలా ఉంటే బ్రిడ్జి నిర్వహణను పట్టించుకునే విషయంలో ప్రస్తుత ప్రభుత్వం కూడా తమకేం పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు.ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారుల ముందు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారన్నారు.జిహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే దుర్ఘటన జరిగిందన్నారు.అందులో గాయపడిన బాధితులకు ప్రభుత్వ సాయం చేయాలన్నారు.భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా బ్రిడ్జి సామర్థ్యాన్ని పరిశీలించి తగిన మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా నిత్యం ప్రయాణించే వేలాది మంది వాహనదారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి


గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం శేరిలింగంపల్లి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, గచ్చిబౌలి డివిజన్ ను గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,గిరి,రమేష్, రంగస్వామి,చంద్రశేఖర్, సాయి కుమార్, క్రాంతి, శ్రీధర్, దిలీప్, శ్రీనివాస్, విజయ్, వినయ్ మల్లికార్జున,పండు, రమేష్, వెంకట్, చంద్రశేఖర్, సాయి కు



మార్, క్రాంతి, శ్రీధర్, దిలీప్, శ్రీనివాస్, విజయ్, వినయ్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నల్లగండ్ల గ్రామం వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యలను పరిష్కారమే ధ్యేయం

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్దిదారుల సమస్యలను పరిష్కరమే ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ పోట్రుని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్దిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ తో పాటు వచ్చిన బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలపై ఆగహిత్యాన్ని చాలాయిస్తే సహించబోనని, మీరు అధైర్యపడవద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనిలో గత సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి లబ్ధిదారుల నుండి ప్రతి నెల మేంటెనెన్సు పేరిట ఒక్కొక్క ప్లాటు నుండి 1000 రూపాయలు అలాగే సభ్యత్వం కొరకు 1100 రూపాయలు వసులు చేయడాన్ని ఖండించారు. లబ్ధిదారుల ఆరోపణమేరకు బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో నెలకొన్న సమస్యలపై, నూతన సొసైటీ ఏర్పాటు కొరకు మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

780 లబ్ధిదారుల కుటుంబల నుండి మైంటెనెన్స్ రూ.1000, సభ్యత్వానికి రూ.1100, షేటర్స్ కిరాయి, అడ్వాన్స్, కరెంట్ బిల్ పేరిట జరిగిన అవకతవకలపై విచారణ జరుపాలని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు, మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

: అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్

జిహెచ్ఎంసి వ్యాప్తంగా ప్రజావాణికి 166 అర్జీలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యల పై విన్నపాలను అడిషనల్ కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం సంబంధిత విభాగం అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ స్నేహశబరీష్ మాట్లాడుతూ... ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలు వ్యక్తం చేసిన నేపథ్యంలో అధికారులు వాటిని బాధ్యతతో పరిష్కరించాలని తెలిపారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 62 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 33, ఇంజనీరింగ్ 4, ట్యాక్స్ సెక్షన్ 3, ల్యాండ్ అక్విజిషన్, హెల్త్, యు.సి.డి, యు.బి.డి విభాగాలకు రెండు చొప్పున, ఎలక్ట్రికల్, పి.ఓ.ఎల్.డబ్ల్యూ ఎస్, అడ్మిన్, కూకట్ పల్లి జోన్, శానిటేషన్, ఖైరతాబాద్ జోన్, ఎలక్షన్, ఎల్బీనగర్ జోన్, డి.సి 18, డి.సి 17 లకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదులు వచ్చాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 104 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 40, సికింద్రాబాద్ జోన్ లో 27, శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్ లో 12, చార్మినార్ జోన్ లో 7 అర్జీలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ అధికారులకు ఆదేశించారు ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ లు యాదగిరి రావు, అశోక్ సామ్రాట్, వేణు గోపాల్, వేణుగోపాల్ రెడ్డి, అడిషనల్ సిసిపి లు గంగాధర్, వెంకన్న, ఎల్.ఏ.ఓ రాము నాయక్, హార్టికల్చర్ అధికారి సునంద, ఎలక్ట్రిసిటీ ఈఈ మమత, డిప్యూటీ సిఈ లు పనస రెడ్డి, పి వి రావు, హౌసింగ్ ఈ ఈ రాజేశ్వర రావు, జాయింట్ కమీషనర్ రెవెన్యూ మహేష్ కులకర్ణి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్ ఏ ఎం సి జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి ఎంపిని కలిసిన వడ్డెర సంఘం నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సోమవారం ఫతేనగర్ వడ్డెర సంఘం అధ్యక్షులు డి. సాగర్ కృష్ణ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిశారు. ఫతేనగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ట్రాక్ దగ్గర అండర్‌పాస్ నిర్మించాలని, లేదా రైల్వే ట్రాక్ ఉంది దానికి మెట్ల మార్గం నిర్మించాలని విన్నవించారు. దానికి ఎంపీ సానుకూలంగా స్పందించి మన కోరికను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షుడు సాగర్ కృష్ణతోపాటు రేపన్న రాజు, యు. శ్రీను, యు. రాజు, బి. దశరథ్,యు. గిరి,మల్కాజ్గిరి బీసీ యూత్ జనరల్ సెక్రెటరీ ఉత్పల్ల శ్రీనివాస్, బోరబండ కుమార్ ఎంపీని వారి నివాసంలో కలిశారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072


# శెట్టిబలిజలను బీసీ కులాల జాబితాలో చేర్చేంతవరకు పోరాటం

## తెలంగాణ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు గుత్తుల మీరా కుమార్




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత గత ప్రభుత్వం బీసీ కులాల్లో ఉన్న తమని ఓసి జాబితాలో చేర్చారని తిరిగి బీసీ జాబితాలో చచ్చేంత వరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ శెట్టి బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుత్తుల మీరా కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక ప్రైవేట్ హోటల్ లో తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల మీరాకుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ నుండి తొలగించిన కులాలపై సమీక్ష సమావేశం జరిగింది. తీసేసిన కులాలపై బీసీ కమిషన్ 26 +1 కులాల కోసం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. ఈ నోటిఫికేషన్ కు సంబంధించి బీసీ కమిషన్ కి మన శెట్టిబలిజ కమ్యూనిటీ గురించి,సబ్మిట్ చేయవలసి నటువంటి అఫిడవిట్ మరియు, పత్రాలు ఏ విధంగా ఏ ఫార్మేట్లో సబ్మిట్ చేయాలి ప్రభుత్వానికి ఎలాంటి సర్టిఫికెట్స్ మన తీసేసిన 26+1 (శెట్టిబలిజ )కులాల గురించి ఆధారాలు ఏదైతే ఇవ్వాలో వాటి మీద సలహాలు సూచనలు తీసుకోవడానికి ప్రభుత్వంలో, అధికారులుగా పనిచేసిన మరియు కొంతమంది న్యాయ నిపుణులతో సంప్రదించడానికి ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు గుతుల మీరా కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ నుండి ఈ 26+1(శెట్టిబలిజ) కులాలను అన్యాయంగా తొలగించడం జరిగిందని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం సరియైన విధానం పాటించకుండా సరైన సమాచారం లేకుండా ఈ కులాలను తొలగించడం చాలా బాధాకరం. ఉమ్మడి రాష్ట్రంలో బీసీలుగా గుర్తింపు పొందిన ఈ కులాలను తిరిగి మరల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జాబితాలో చేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఈ కులాలను చేరుస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కావున మేనిఫెస్టోలో పెట్టిన ఈ అంశాన్ని వెంటనే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఈ సమావేశం ద్వారా విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఎస్ అధ్యక్షులు గుత్తుల మిరాకుమార్, ప్రధాన కార్యదర్శి కె.వి రావు, ఉపాధ్యక్షులు డివివి సత్యనారాయణ, మామిడి చెట్టి నాగేంద్ర, ట్రెజరర్ పిల్లి నాలుగోపాలకృాఎష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతపల్లి వెంకటేశ్వరరావు, విత్తనాల భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుబ్బల లక్ష్మీనారాయణ, కల్చరల్ సెక్రెటరీ, దొమ్మేటి సతీష్, శీలం శ్రీనివాస్ అడ్వైజర్స్, వాసంశెట్టి రాజాబాబు, వాసంశెట్టి మూర్తి, సంఘ పెద్దలు తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ జిల్లాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'వేస్సో'బంగారు తాతారావుకు లెజెండరీ డా.కొండపి నాగేశ్వరరావు పురస్కారం!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః డా.కేయన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్మన్ కొండపి వెంకట గణేష్ బాబు స్థాపించిన 'లెజెండ్ డాక్టర్ కొండపి నాగేశ్వరరావు పురస్కారం'ను శ్రీవీరబ్రహ్మేంద్ర దేశీయ విశ్వబ్రాహ్మణ అసోసియేషన (ఎస్వీబీడీవీబీ-వేస్సో) 'వేస్సో' స్వచ్ఛంధ స్థాపకులు బంగారు తాతారావుకు ప్రదానం చేసారు.సుందరయ్య విజ్ఞానకేంద్రం(బాగ్లింగంపల్లి).కమ్మరపల్లె మల్లికార్జున కిరణ్కుమార్(ఆర్థిక నేరాల సహాయ కమిషినర్,హైదరాబాద్)ముఖ్యఅతిథి చేతుమీదుగా ఈ అవార్డును తాతారావుకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.విశ్వకర్మ నాలెడ్జ్సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి ఆధ్వర్యంలో సంస్థ తొమ్మిదవ వార్షికోత్సవం ఎస్వీకేలో జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వేదికపై తాతారావుకు ఈ అవార్డును ప్రదానం చేసారు.డా.కొండపి వెంకట గణేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ డా.కేయన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నుండి 'లెజెండ్ డాక్టర్ కొండపి నాగేశ్వరరావు పురస్కారం' ప్రదానం చేస్తున్నామని తెలిపారు. తొలి పురస్కారం బొజ్జ లక్ష్మణసేన కు అందించామని తెలిపారు. విశ్వబ్రాహ్మణ ఆణిముత్యం సేవారత్న తాతారావు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రైవేటెసెక్రటరీగా బాధ్యతలు నిర్వహించి రిటైర్ అయ్యారు.పేదల వైద్యానికి , పేద వధువు వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం లో ముందున్నారు.అంత్యక్రియలకు ఆసరాగా నిలిచారు.కరోనా సమయంలో సామాజికసేవ చేసారు.మహిళాసాధికారతకు ఆర్థిక చేయూత నిచ్చారు.గత 8 సంవత్సరాలుగా విరాళాలు సేకరిస్తూ,తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ నిస్వార్థంగా,పారదర్శకంగా ప్రజాసేవ చేస్తున్నందుకే 'లెజెండ్ డాక్టర్ కొండపి నాగేశ్వరరావు పురస్కారం'ను అందించడం జరిగిందని కొండపి గణేష్బాబు తెలిపారు.విశ్వకర్మ నాలెడ్జ్సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరికి ఈ సందర్భంగా గణేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షం

**▸ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి**


ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ అనంతరం ప్రొసీడింగ్ను అందిస్తున్న దృశ్యం

ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ : ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్రంలోని ప్రజలంతా ఎలాంటి కష్టాలు లేకుండా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షపాతిగా పనిచేస్తూ వారికి అండగా నిలుస్తుందని ఫరూఖ్నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యకర్తలతో కలసి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొందన్నారు. ఎంతో కాలంగా సొంతింటి కల నెరవేర్చుకోలేక ఆందోళన చెందుతున్న వారికి కాంగ్రెస్ అండగా నిలిచిందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి కారణంగా నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ది పథంలో దూసుకుపోతుందన్నారు. ప్రస్తుతం మొదటి విడతలో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, విడతల వారికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్క లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అర్జున్, నాయకులు వట్టెల మాధవి, ఎర్రోళ్ల సునీత, రంగంపల్లి సురేష్గౌడ్, హరికృష్ణ యాదవ్, సాయికుమార్, రంగంపల్లి రమేశ్గౌడ్, వట్టెల మల్లేష యాదవ్, ఎర్రోళ్ల అశోక్, గోదా రమేశ్ యాదవ్, చీపిరి గణేశ్ యాదవ్, రం గంపల్లి శ్రీధర్ గౌడ్, మంగలి మల్లేష్, శంకరయ్య, రవి చారి, మల్లేష్ గౌడ్, మహదేవ్, గణేశ్ రవితేజ, శ్రీధర్, ప్రతాప రెడ్డి, దాదిమియా, మంగలి రాంచంద్రయ్య, అంజయ్య, యాదయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ఫండ్ చెక్కుల పంపిణీ..!



ముషీరాబాద్,మేజర్న్యూస్ఃసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముషీరాబాద్నియోజవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ లబ్దిదారులకు అందించారు.రాంనగర్, కవాడిగూడ,ముషీరాబాద్ డివిజన్లలోదర ఖాస్తు చేసుకున్న 12 మందికి మొత్తం రూ.4,34,000 విలువైన చెక్కులను అందించారు.శ్రీధర్రెడ్డి, శంకర్ ముదిరాజ్,సాయికృష్ణ, దీన్దయాల్రెడ్డి ,శివముదిరాజ్,శ్రీధర్చారి, రాజశేఖర్గౌడ్,రాజేష్,వల్లాల రవి,బల్లప్రశాంత్, సంతోష్,వెంకటేశ్,బల్వంత్, మధు -తదితర బీఆర్ఎస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న పెండ్యాల గ్రామాస్తులు**


మహేశ్వరం ,మేజర్న్యూస్(మే : ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోరకు మండలంలోని పెండ్యాల మాజీ సర్పంచ్ సంధ్యరాజేష్ ఆధ్వర్యంలో ఎస్సి సంఘం అధ్యక్షుడు యాచారం నర్సింహ్మలు ఆదివారం మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి వినతి అందజేశారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఎస్సి కమ్యూనిటీ హాల్ కు త్వరలో నిధులు మంజురు చేసి నిర్మిస్తామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలోయాచారం దశరథ,రవీందర్, నర్సింగ్రావు,ముత్యం,తొంట శ్రీకాంత్, యాచారం సుమన్, గణేష్,సత్య అశోక్రెడ్డి,నరేష్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణికొండ మేజర్ న్యూస్ (మే 25)ః భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది 122వ మన్కి బాత్ కార్యక్రమాన్ని మణికొండ మున్సిపల్లోని బిజెపి పార్టీ ఆపిస్లో నాయకులు అందు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా నరేంద్రమోది మాట్లాడుతూ ఆధునిక యుద్ద నైపుణ్యం ద్వారా సిందూర్ ద్వారా సైనికులు విజయాన్ని అందించినందకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జూన్21న నేషనల్ యోగ డే ఉన్నందున ప్రతి ఒక్కరు యోగాలో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకొవాలని అన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి

**▸▸ విజేత జట్టుకు 35వేలు, రన్నరప్ జట్టుకు 25వేలు బహుమతి అందించిన వాసుదేవా రెడ్డి, వేణు కుమార్ గౌడ్**

జల్ పల్లి, మేజర్ న్యూస్ :
మామిడిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టుగా ఆర్ బిఎమ్ వారియర్, రన్నరప్ గా రెడ్ బుల్స్ జట్లు విజేతగా నిలిచాయని మామిడిపల్లి గ్రామ ఆలయాల కమిటీ చైర్మన్ ఎడ్ల వాసుదేవారెడ్డి, మామిడిపల్లి మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణు కుమార్ గౌడ్ అన్నారు. బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఫిబ్రవరి 23వ తేదీ ప్రారంభమైన ఈ టోర్నమెంట్ లో మొత్తం ఏడు జట్లు మూడు నెలల పాటుగా, వారంలో ఒకసారి టోర్నమెంట్ ఆడాయని, అందులో భాగంగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశామన్నారు. మామిడిపల్లి ప్రీమియర్ లీగ్ (ఎంపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ఎడో సీజన్ విజేతగా ఆర్ బిఎమ్ వారియర్స్ కు ఎడ్ల వాసుదేవరెడ్డి రూ:35 వేలు, రన్నరఫ్ గా రెడ్ బుల్స్ విజేతలకు మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణు కుమార్ గౌడ్ రూ:25 వేలు నగదు బహుమతిని అందజేశారు.



ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహణలో మాజీ కార్పొరేటర్ చుక్క శివకుమార్, గ్రామ నాయకులు నిమ్మల నరేందర్ గౌడ్, దశరథ్, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి వినయ్ యోగేందర్ రెడ్డిలు తమ సహకారం అందించారని తెలిపారు. అనంతరం వాసుదేవారెడ్డి మాట్లాడుతూ. క్రీడలతో యువకులకు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువకులు క్రీడలో రాణించడం ద్వారా స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు ఆస్కారం ఉంటాయన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న యువత కలిసికట్టుగా ఆడడం ఐక్యతగా ఉండేందుకు చిహ్నంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు సిహెచ్ దిలీప్ కుమార్, కోట్ల కృష్ణ, పేరా మోని నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.